| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 27 | 70 SECUNDERABAD | PADMA RAO.T | -Nil- | -Nil- | CC.No. 852 of 2012 II Metropolitan Magistrate for Railways, Secunderabad conviction orders dated:23.11.2016 | U/s.147 of Railway Act, all the accused persons pleaded guilty and the Hon'ble Court found their pleading guilty to be voluntary and accordingly convicted U/s 252 of Crpc however with regard to the quantum of sentence to be imposed, the accused persons submitted that their guilty of offence out of anxiety for getting Telangana State and they never involved any offence and pleaded mercy to take lenient view hence Hon'ble court inclined to extended the benefit under the provisions of probation of offenders act and pleased to release accused persons A1 to A8 U/s 3 of probation of Offenders act 1958. Released U/s 3 of P.O. Act 1958, after due admonition |
| 28 | 72-KODANGAL | PATNAM NARENDER REDDY | 1.FIR No.194/2018, PS Kosgi, Kosgi Mandal, Narayanpet District, the then Mahaboobnagar District CC No:97/2023, Hon'ble Judical Magistrate of First Class at Kosgi 2.FIR No:147/2023 PS Maddur, Maddur Mandal, Narayanpet District | Sec.188,171(e), 171(h) of IPC and Secion 77 of RP Act 1951 Alleged offence relating to storing of cash during TSLA elections 2018 in relative's farm house Sec.448,323,504, 506 r/w 34 of IPC Alleged offence of trespassing and assulating | -Nil- | |
| 29 | 73-NARAYANPET | S. RAJENDER REDDY | 1.FIR not registered. The Income Tax Department by its A.D.I.T (Inv.), 2nd Floor, Suresh Complex, Infantry Road, Sanjay Gandhi Nagar, Bellari, Karnataka filed a Private Complaint under Section 200 of C.R.P.C.before Hon'ble 1st Additional Senior Civil Judge & JMFC Court Raichur at Netaji Nagar, Police Station, Raichur CC No:1664/23 on the file of Additional Senior Civil Judge & JMFC-III Court Raichur. 2.FIR No:318/2023 at Narayanpet Police Station, Narayanpet Addl.Judicial First Class Magistrate, Narayanpet | Sec.276 C(1), Sec.277 of Income Tax 1961. It is alleged that Shri S.Rajender Reddy as a Chairman of Navodaya Education Trust, Raichur Willfully attempt to evade tax & has given false statements in verification, for which private complaint filed and the same is pending. Sections 171-E, 171-F,171-H of IPC and Section 123 of the Representation of the People Act,1951 It is alleged that Shri S.Rajender Reddy,MLA BRS Party of Narayanpet Distributing Rs. 2.00 Lakh LOC under CM Relief Fund which violates the Model Code of Condut | -Nil- | -Nil- |
| 30 | 74-MAHBUBNAGAR | SRINIVAS GOUD VIRUSONALLA | 1)Cr.No:241/2023 of PS-II Town, Mahabubnagar Deponent A1 Special Sessions Judge for Trail of Criminal cases relating for elected MPs and MLAs of the State of Telangana, Hyderabad 2)FIR was not registered as the complainant has filed private complainant in the court and the court has taken cognizance of the case(Deponent is A.1) CC. No:513/2022 Spl. JMFC for trail of case under Proh. And Excise Act cum II Addl.JCJ, Mahabubnagar Now transferred to IV Additional Judicial Magistrate of First Class Mahabubnagar and re-numbered as CC.No:786/2022 3) FIR was not registered as the complainant has filed private complant in the court and the court has taken cognizance of the case (Deponent is A.1) CC.No:514/2022 Spl.JMFC for trail of case under Proh. And Excise Act cum II Addl.JCJ, Mahabubnagar Now transferred to IV Additional Judicial Magistrate of First Class Mahabubnagar and re-numbered as CC.No:787/2022 | U/s. 120A, 120B, 167, 171-B,171-E, 171-G, 177,191,192,193,194, 196,219,409,420,440, 468,500,503,504 & 506 IPC Private complaint is filed by the complainant alleging that the A.1 has filed election affidavit on 14.11.2018 suppressing certain properities of his spouse, her loan his loan and certain other information and filed nomination.In the election improperly and later filed another affidavit Dt:19.11.2018 and replaced the initial affidavit with the collusion of Returning officer and other officials and induled into tampering and other offences and A.1 along with other accused has indulged in to illegal acts and committed above said offences. Private complaint is filed by the complainant alleging that A.1 in order to get rid of election petition E.P.No.23/2019 filed by complainant hatched criminal conspiracy with other Accused to kill him and on 23.02.2022 A.5 provoked A6 to A11 to enter in to the house and damaged main door, CC TV cameras committed theft of hard disk and other articles to destroy evidence and on 28.02.2022 he was kidnapped from New Delhi and later a false case was registered against him in Crime No:146/2022 at Pet Basheerabad PS and committed above referred offences. U/s. 120B, 506,363,324 r/w Sec.34 and 109 of IPC Private complaint is filed by the complainant alleging that the A.1 and A.2 with criminal intention to hurt the husband of complainant provide A.2 to A.8 to kidnap him and A.4 to A.8 with SOT police have kidnapped her husband on 24.02.2022 at New Gunj, Mahabubnagar and beat her husband and he was handed over to A.9 and A.10 of Pet Basheerabad PS by SOT Police and A.4 to A.8. It is alleged that on the directions of A.1 the said offences were committed to and later her husband was implicated in false criminal case crime No:146/2022 and they have done so to protect A.1 in Election petition 23/2019 and it is thus alleged that A1 and other Accused have committed above referred offences. | -Nil- | -Nil- |
| 31 | 79-GADWAL | BANDLA KRISHNA MOHAN REDDY | 1) Crime No: 363/ 2018 PS Gadwal Town Addl. JFCM Gadwal 2)Crime No.6/2014 PS II Town, Kurnool , A.P. Hon'ble J.F.C.M-Cum Prohibition & Excise Court, Kurnool | U/s 123(1)of R.P.Act and 171-E-IPC Allegation of Corrupt practices & electoral offence & Punishment for bribery. U/s. 420,406, 468, 471 of IPC. Allegation of cheating & thereby dishonestly inducing delivery of property, criminal breach of trust. Forgery for the purpose of cheating & using a genuine forged document which is known to be forged. | -Nil- | -Nil- |
| 32 | 81-NAGARKURNOOL | JANARDHAN REDDY MARRI | FIR No:113/2023 Police Station Telkapally CC No: Not Alloted | U/s. 506 of IPC Allegation of Criminal Intimidation | -Nil- | -Nil- |





విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు

## 22 నుంచి పౌల్ట్రీ ఇండియా సదస్సు

హైదరాబాద్, నవంబర్ 20:హైదరాబాద్ వేదికగా పౌల్ట్రీ ఇండియా సదస్సు జరుగబోతున్నది. 15వ సారి జరుగుతున్న ఈ సదస్సు ఈ నెల 22న ప్రారంభమై 24న ముగియనున్నది. ఈ సదస్సుకు దేశీయ, అంతర్జాతీయ దేశాలకు చెందిన పలు పౌల్ట్రీ నిపుణులు హాజరుకాబోతున్నారు. దక్షిణాసియాలో అతి పెద్ద సదస్సుకు వేదికైన ఈ సదస్సు హైటెక్స్ 32,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి 45 విదేశీ కంపెనీలతో పాటు 380 దేశీయ కంపెనీలు పౌల్ట్రీకి సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి. ప్రపంచంలో రెండో అతి పెద్ద గుడ్డు ఉత్పత్తిదారుగా కొనసాగుతున్న భారత్..మూడో అతి పెద్ద చికెన్ ఉత్పత్తిదారుగా కొనసాగుతున్నది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం దేశీయ తలసరి గుడ్డు వినిమయం 180 కాగా, చికెన్ 9 కిలోలుగా ఉన్నదని తెలిపింది. ఈ సందర్భంగా ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ తయారీదారుల సంఘం అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ..దేశంలో పోషకాహార లోపం, ప్రోటీన్ లోపాన్ని రూపుమాపడంలో పౌల్ట్రీ పరిశ్రమ ప్రధాన పాత్ర పోషిస్తున్నదన్నారు.

## ఒకేరోజు 4.56 లక్షల మంది

### రికార్డు స్థాయిలో దేశీయ విమాన ప్రయాణికులు



న్యూఢిల్లీ, నవంబర్ 20: దేశంలో విమానాలు వాడేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ నెల 19న ఒకేరోజు రికార్డు స్థాయిలో 4.50 లక్షల మందికి పైగా విమానాల్లో ప్రయాణించారు. వరల్డ్ క్రికెట్ ఫైనల్ జరుగడంతో పాటు పండుగ సీజన్ కావడం కూడా విమాన ప్రయాణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం. ఈ నెల 19న దేశవ్యాప్తంగా 4,56,748 మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకున్నారని కేంద్రం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కరోనా తర్వాత దేశీయ విమానయాన రంగం తిరిగి పుంజుకుంటున్నదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆదివారం(నవంబర్ 19న) 5,958 విమానాల్లో 4,56,910 మంది ప్రయాణికులు ప్రయాణించారని పేర్కొన్నారు. ఏడాది క్రితం ఇదే రోజు 5,506 విమానాల్లో 3,93,391 మంది ప్రయాణించినట్టు మంత్రి వెల్లడించారు.

**విమానయాన మార్కెట్ అడ్డాగా..**

విమానయాన రంగంలో భారత్ దూసుకుపోతున్నది. అమెరికా, చైనా తర్వాత కొనసాగుతున్న భారత్..ఈ రెండు దేశాలను అధిగమించి తొలి స్థానాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉన్నదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆదివారం రికార్డు స్థాయిలో ప్రయాణించారని, కరోనా తర్వాత వరుసగా రెండు రోజుల్లో ఇంతటి స్థాయిలో ప్రయాణించడం ఇదే తొలిసారని ఆయన అన్నారు. ప్రపంచ విమానయాన రంగంలో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న భారత్‌లో ప్రతియేటా 11 శాతం వృద్ధితో అక్టోబర్‌లో 1.26 కోట్ల మంది ప్రయాణించారు. గత నెలలో ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రికార్డు స్థాయి ప్రయాణికులు 42 లక్షల మంది ప్రయాణించారు. అంతక్రితం ఏడాది ప్రయాణించిన వారితో పోలిస్తే 18 శాతం అధికం.




## రెండోరోజూ నష్టాలే

### సెన్సెక్స్ 140, నిఫ్టీ 39 పాయింట్లు డౌన్

ముంబై, నవంబర్ 20: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. వాహన, యుటిలిటీ, కమోడిటీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను ఉపసంహరించుకోవడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఒక దశలో 250 పాయింట్ల స్థాయిలో పతనమైన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 139.58 పాయింట్లు నష్టపోయి 65,655.15 వద్ద ముగిశాయి. అటు నిఫ్టీ 37.80 పాయింట్లు కోల్పోయి 19,694 వద్దకు జారుకున్నది. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యునిలీవర్, టాటా మోటర్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి. కానీ, భారతీ ఎయిర్‌టెల్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, మారుతి షేర్లు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉండటంతో విదేశీ మదుపరుల్లో ఆందోళనను పెంచింది, దీంతో తమ పెట్టుబడులను సురక్షితమైన ఇతర రంగాలకు మళ్లించడంతో సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణమని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. బీఎస్ఈ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగ షేర్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. రంగాలవారీగా చూస్తే వాహన, కమోడిటీ, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ, కన్జ్యూమర్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించక పోగా..ఎనర్జీ, హెల్త్‌కేర్, ఐటీ, టెక్నాలజీ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.21 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. గతవారంతం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 187.75 పాయింట్లు, నిఫ్టీ 33.40 పాయింట్లు కోల్పోయాయి. అలాగే ఎఫ్ఐఐలు రూ.477.76 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

## కార్పొరేట్ కంపెనీల్లో ఇంక్యుబేటర్స్



హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): మెట్రో నగరాల్లోని కార్పొరేట్ సంస్థల్లో సరికొత్త ఆవిష్కరణలకు స్థిరమైన వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా ఓపెన్ ఇన్నోవేషన్ ఎకోసిస్టాన్ని, తద్వారా సాంకేతిక ఆవిష్కరణలు గణనీయంగా పెరిగేందుకు అవకాశం కలుగుతుందని టీ హబ్ సీఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. టీ హబ్ ఆధ్వర్యంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు చేపడుతున్న పలు కార్యక్రమాల్లో కార్పొరేట్ ఇంక్యుబేటర్స్ అండ్ యాక్సిలరేటర్స్ ఎంతో కీలకమైందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థల్లో కొత్త ఆవిష్కరణలు జరిగేందుకు టీ హబ్ మొట్ట మొదటి సారిగా గతేడాది కార్పొరేట్ కనెక్ట్ పేరుతో ఒక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. కార్పొరేట్ సంస్థలను భాగస్వామ్యం చేయడం ద్వారా కొత్త ఆలోచనలు స్టార్టప్‌లు వచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వివిధ రంగాలైన ఈవీలు, మొబిలిటీ, హెల్త్ టెక్, ఎంటర్‌ప్రైజ్ టెక్, గేమింగ్, కృత్రిమ మేధస్సు అంశాల్లో వందలాది కార్పొరేట్ కంపెనీలతో కలిసి పనిచేస్తామన్నారు. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా ఓపెన్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధి చెందేలా తమ వంతు కృషి చేస్తామన్నారు.